గీ. చరణసంక్షాళనం బుపస్పర్శనంబు
గురుపరంపరాధ్యానంబు గురుతరాస్త్ర
దేవతావందనము మహాదేవకీర్త
నము నరుంపు యథావిధి నడుప వలయు. 189

మ. బలభిన్నీలమణీలదేహా వినమత్ప్రాణావనోత్సాహా ని
శ్చలకారుణ్యరసప్రవాహా కపిరాజన్యస్తహావప్రత్యూహా ని
స్తులదానోద్యమనాశవాహా విశిఖక్ష్మాభృద్ఘనస్నేహా ది
గ్వలయాంభోధియశఃప్రవాహా నిగమవ్యామోహా భూపాలస్తుతీ. 190

మా. సదమలచిరకీర్తీ! సంవిదానందమూర్తీ!
మృదువచనవిచిత్రా! మేఘసంకాశగాత్రా!
వదనవిజితచంద్రా! వర్ణితాశేషసాంద్రా!
విదితఘనబలధామా! వీరకోదండరామా! 191

గద్య. ఇది శ్రీమత్కౌసల్యానందన శరణాగతకృపాకటాక్ష వరప్రసాదిత కవితా విచిత్ర, సౌమిత్రేయసగోత్ర, నృసింహాచార్యపుత్ర సుబ్బనారాయణార్యప్రణీతంబైన ‘‘శ్రీసుర్వ్యాఖ్యావిలాసం’’ బను లక్షణగ్రంథంబునందు. లక్ష్యశబ్దనిర్ణయంబును, లక్ష్యపదార్థనిర్ణయంబును, నానార్థ మోహప్రకారంబును, చిత్రలక్షణభేదప్రతిపాదనంబును, శాస్త్రలక్ష్యనిర్ణయవ్యవహారంబును, వ్యాకరణాదిశాస్త్రలక్షణవిశేషదృష్టి ముష్టినియమపరిలక్షణాన్వేషణంబును, సంధానసమాహారసంగ్రహవిశేష భాషణంబును, సంహారప్రయోగనిర్భాగంబును, సాయక సంహారసమీక్షణలక్షణంబును, సంగ్రహవ్యాఖ్యానప్రకర్తనంబును, శరప్రయోగసముదాయనిరూపణంబును, శరగమన గుణదోషవిభాగంబును, దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగోపసంహార విస్తరప్రస్తావంబును, లోనగా గల విశేషంబులు సర్వంబును గల తృతీయాశ్వాసము. 192

---

Printed at the Rathnam Press, 11, Badrian Street, Madras—1.